# అంతరిక్షంలోకి ఆడ, మగ ఈగలు




### పని ప్రదేశాల్లో 'షీ-బాక్స్ (SHe-Box) పోర్టల్'

- పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల ఫిర్యాదుల నమోదు, పర్యవేక్షణలకు కేంద్రీకృత వేదికగా రూపొందించిన ఈ పోర్టల్ ను, మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ కొత్త షీ-బాక్స్ పోర్టల్‌ను ప్రారంభించింది.
- కొత్త షీ-బాక్స్ పోర్టల్ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు సహా దేశవ్యాప్తంగా ఏర్పడిన అంతర్గత, స్థానిక కమిటీలకు సంబంధించి కేంద్రీకృత సమాచార భాండాగారంగా ఉపయోగపడుతుంది.
- ఫిర్యాదుల దాఖలు, అవి ఏ స్థితిలో ఉన్నాయో తెలుసుకోవడం, అంతర్గత కమిటీల ద్వారా నిర్దేశిత కాల పరిమితితో వాటి పరిష్కారం కోసం ఉమ్మడి వేదికను ఇది అందిస్తుంది.
- ఫిర్యాదులకు కచ్చిత పరిష్కారాన్ని అందించడంతో పాటు, ఈ ప్రక్రియను సులభతరం చేస్తుంది. నిర్దేశిత నోడల్ అధికారి ఈ పోర్టల్ ద్వారా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు.
- శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి పని ప్రదేశాలు భద్రంగా, సురక్షితంగా ఉండేలా చూడడం ఈ పోర్టల్ ముఖ్య ఉద్దేశం. తద్వారా మహిళల అభివృద్ధికి, వారు విజయం సాధించడానికి ఇది దోహదపడుతుంది.
- పనిచేసే చోట్ల మహిళలను లైంగిక వేధింపుల నుంచి రక్షించడానికి, వారి ఫిర్యాదులను పరిష్కరించడానికి పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధ, పరిష్కార) చట్టం-2013 సహాయపడుతుంది. దీనికి అనుగుణంగా, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల ఫిర్యాదుల పరిష్కారం, నిర్వహణలో కొత్త షీ-బాక్స్ పోర్టల్ కీలక ముందడుగు.
- పని ప్రదేశానికి సంబంధించిన లైంగిక వేధింపుల ఫిర్యాదుల పరిష్కారంలో మరింత సమర్థవంతమైన, సురక్షితమైన వేదికను అందించడంలో ఇది కీలకమైన పాత్రను పోషిస్తుంది.
- దేశవ్యాప్తంగా మహిళలకు సురక్షిత, సమ్మిళిత పనివాతావరణాన్ని సృష్టించడంలో ప్రభుత్వ నిబద్ధతకు ఈ పోర్టల్ కారణమవుతుంది.
- వ్యక్తిగత సమాచారం బహిరంగంగా అందుబాటులో లేకుండా, ఫిర్యాదులను సురక్షితంగా నమోదు చేయడానికి ఈ పోర్టల్ దోహదపడుతుంది.


### జాతీయ క్రీడా దినోత్సవం

- హాకీలో మన దేశానికి చారిత్రక విజయాలందించి, క్రీడా రంగంలో ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిన దివంగత మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినమైన ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ఏటా నిర్వహిస్తుంది.
- 2012 నుంచి భారతదేశంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు.
- జాతీయ క్రీడా దినోత్సవం ప్రధాన లక్ష్యం క్రీడల ప్రాముఖ్యత గురించి దేశంలోని సామాన్య ప్రజానీకంలో కూడా అవగాహన కల్పించడం. అంతే కాకుండా దేశ, అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నతంగా రాణిస్తున్న క్రీడాకారులకు క్రీడా అవార్డులను ఇచ్చి గౌరవించడం ఆనవాయితీగా కొనసాగుతుంది.
- 2020 టోక్యో ఒలింపిక్స్ లో భారత్ 48వ స్థానంలో ఉండగా, 2024 పారిస్ ఒలింపిక్స్ లో ఐదు కాంస్యాలతో సహా ఆరు పతకాలతో 71వ స్థానంలో నిలిచింది.
- శారీరక ఆరోగ్యం, క్రీడలను ప్రోత్సహించడానికి ప్రవేశపెట్టిన 'ఫిట్ ఇండియా', 'టార్గెట్ ఒలింపిక్స్ పోడియం', 'ఖేలో ఇండియా' లాంటి కార్యక్రమాల ద్వారా క్రీడలను ప్రోత్సహిస్తుంది.

**జాతీయ క్రీడ: హాకీ**

**మేజర్ ధ్యాన్ చంద్ గురించి**

- ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో 1905 ఆగస్టు 29న జన్మించారు.
- ఈయనను 'ది విజార్డ్ ఆఫ్ హాకీ' అని పిలుస్తారు.
- 1928, 1932, 1936 ఒలింపిక్స్ క్రీడల్లో భారత్‌కు హాకీలో వరుసగా మూడు స్వర్ణ పతకాలు భారతదేశానికి అందించారు.
- భారత ప్రభుత్వం 1956లో పద్మభూషణ్ అవార్డు ఇచ్చి గౌరవించింది.



### పారాలింపిక్స్‌లో పతకాల మోత

- శుక్రవారం నాటికి భారత పథకాల సంఖ్య 26 కు చేరింది. శుక్రవారం నాడు పురుషుల హై జంప్‌లో ప్రవీణ్‌కుమార్ స్వరణం గెలిచాడు. ఈ క్రీడలో రేపటితో (సెప్టెంబర్ 8) ముగిస్తాయి.
- అవనీ లేఖరా (గోల్డ్, మోనా అగర్వాల్(కాంస్యం పతకం)
- విభాగం: 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ SH1(10m air rifle)



- అవనీ లేఖరా టోక్యో పారాలింపిక్స్-2020లో గోల్ మెడల్ సాధించింది. ఇలా వరుసగా రెండు పారాలింపిక్స్‌లో గోల్ మెడల్స్ సాధించిన క్రీడాకారిణిగా నిలిచింది.

**ప్రీతి పాల్ (కాంస్యం పతకం)**

- విభాగం: 100 మీటర్ల టీ35 ఫైనల్.
- టోక్యో పారిలింపిక్స్‌లోనూ స్వర్ణం సాధించిన ఆమెకు ఇది రెండో గోల్డ్ మెడల్.

**షూటర్ మనీశ్ నర్వాల్ (రజతం పతకం)**

- విభాగం: 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్1 ఫైనల్.
- టోక్యో పారాలింపిక్స్‌లో మనీశ్ 50 మీటర్ల పిస్టల్ విభాగంలో బంగారు పతకం గెలిచాడు.

### 'కూనో'లో మరో చీతా (పవన్) మృతి

- కునో నేషనల్ పార్క్‌లో మరో చీతా మృతి చెందింది. నమీబియా నుంచి తీసుకొచ్చిన పవన్ (Pawan) అనే మగ చీతా మరణించినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు.
- నమీబియా (Namibia) నుంచి తీసుకొచ్చిన వాటిలో స్వేచ్ఛగా తిరుగుతున్న ఏకైక చీతా (Only free-ranging cheetah).
- నమీబియా నుంచి తీసుకొచ్చిన వాటిలో పవన్ మాత్రమే ఫ్రీ రేంజ్ చిరుత.
- ఆగస్టు నెలలోనే కూనో పార్కులో ఇది రెండో చీతా మరణం. ఈ నెల 5వ తేదీన ఆఫ్రికన్ చీతా గామినికి జన్మించిన ఐదు నెలల చీతా కూన మృతి చెందింది. ప్రస్తుతం కూనో పార్క్‌లో 24 చీతాలు ఉన్నాయి. వాటిలో 12 పెద్దవి కాగా, అనేక కూన చీతలు ఉన్నాయి.



**ప్రాజెక్ట్ చీతా**

- సెప్టెంబర్ 2022లో ప్రారంభించారు.
- దీనిలో భాగంగా నమీబియా, దక్షిణాఫ్రికా నుంచి రెండు దఫాలుగా భారత్‌కు చీతాలను తీసుకొచ్చారు. వీటిని మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లో ఉంచారు. ఆ తర్వాత కొద్ది రోజులకే వివిధ కారణాలతో చీతాలు ఒక్కొక్కటిగా మరణించటం ప్రారంభమైంది.

**జాతీయ ఉద్యానవనం**

- మధ్యప్రదేశ్‌లోని బార్‌ఖేడా ప్రాంతంలో ఉంది. మధ్యప్రదేశ్‌లోని షెయోపూర్, మొరేనా జిల్లాల్లో 344.686 చ.కి.మీ. మేర ఇది విస్తరించి ఉంది. దీన్ని కూనో-పాల్పూర్ లేదా పాల్పూర్-కూనో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం అని పిలిచేవారు. ఈ ఉద్యానవనం 1981 నుంచి వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంగా ఉంది. 2018 లో ఈ వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని జాతీయ ఉద్యానవనంగా మార్చారు.
- ఈ ప్రాంతం మొత్తం 748 కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. ఇందులో ఆసియా సింహాలు ఉన్నాయి

### అంతరిక్షంలోకి ఈగలు

- అంతరిక్షంలో మనుషులకు ఎదురయ్యే అనారోగ్య సమస్యలను పరిశీలించేందుకుగాను వ్యోమగాములతో పాటు డ్రోసోఫిలియో మెలనోగాస్కర్ అనే జాతికి చెందిన 10 ఆడ, 10 మగ ఈగలను కూడా అంతరిక్షంలోకి పంపేందుకు సిద్ధమైంది.



**ఈగలనే ఎందుకు పంపుతున్నారు?**

- అంతరిక్షంలోకి ఈ జాతి ఈగలను పంపించేందుకు ప్రధాన కారణం వీటి విసర్జన వ్యవస్థ మానవుని విసర్జన వ్యవస్థతో దాదాపు 77శాతం పోలి ఉండడమే. అంతరిక్షంలో వ్యోమగాములు ఎక్కువగా ఘన రూపంలో ఉండే ఆహారాన్నే తీసుకుంటారు. అలాగే విటమిన్ డీ లభించకపోవడంతో క్షీణత ఎక్కువగా ఉంటుంది.
- ఈ కారణాల వల్ల వారి శరీరం నుంచి కాల్షియం అధికంగా ఉత్పత్తి అవుతుంది. దీంతో మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశాలు ఎక్కువవుతాయి.
- ఈ విషయాలపై లోతైన పరిశోధన చేపట్టేందుకే ఈగలను పంపిస్తున్నారు.
- ప్రయోగంలో భాగంగా ఈగలకు కూడా సోడియం, ఇథైల్ గ్లైకోల్, హైడ్రాక్సీ ప్రొలైన్లు అధికంగా ఉండే పిండి, బెల్లంతో తయారు చేసిన ద్రవాన్ని ఆహారంగా ఇస్తారు. ఈ కారణంగా ఈగల్లోనూ రాళ్లు ఏర్పడుతాయి.
- భూమి పైకి తిరిగి వచ్చిన తర్వాత వాటి రాళ్లను అధ్యయనం చేస్తారు. దీంతో ఆస్ట్రోనాట్స్ ఆరోగ్యంపై మరింత స్పష్టత వచ్చే అవకాశముంది.
- ఏడు రోజుల అంతరిక్ష ప్రయాణంలో ఈగల సంతానోత్పత్తికీ అవకాశం ఉండటంతో ఆ సంతానంపైనా అధ్యయనం చేయనున్నారు.

**ఈగల కోసం ప్రత్యేక కిట్ (ఫ్రూట్ ఫ్లై హ్యాబిటేట్):**

- ఇక ఈగల కోసం ప్రత్యేకంగా ఓ కిట్‌ను సైతం పరిశోధకులు రూపొందించారు. ఇందు కోసం దేశంలోని 75 వ్యవసాయ విశ్వవిద్యాలయాలను కిట్ రూపొందించమని కోరారు.
- వీటిలో కర్ణాటకలోని ధార్వాడ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ కీటకశాస్త్ర విభాగం తయారు చేసిన డిజైన్ ఎంపికైంది.
- దీనికి సంబంధించిన హార్డ్‌వేర్ వ్యవస్థలను కేరళలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌ఎస్‌టీ) తయారు చేసింది.
- ఫ్రూట్ ఫ్లై హ్యాబిటేట్‌గా దీనికి నామకరణం చేశారు. సుమారు రెండేళ్ల పాటు పరిశోధన చేసి ఈ కిట్‌ను రూపొందించారు.


**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### కేంద్ర సాయుధ దళాల్లో 39,481 కానిస్టేబుల్ పోస్టులు

**కేంద్ర సాయుధ బలగాల్లో కానిస్టేబుల్ / రైఫిల్‌మ్యాన్ (గ్రౌండ్ డ్యూటీ) పోస్టుల భర్తీకిస్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్‌ఎస్‌సీ) ప్రకటన విడుదల చేసింది.**

- మొత్తం ఖాళీలు: 39,481
- వీటిలో పురుషులు-35,612, మహిళలకు 3,869 ఖాళీలు ఉన్నాయి.
- పోస్టులు: కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ)/ రైఫిల్‌మ్యాన్ (జనరల్ డ్యూటీ), సిపాయి సాయుధ దళాల వారీగా ఖాళీలు..
- బీఎస్‌ఎఫ్-15,654, సీఐఎస్ఎఫ్-7,145
- సీఆర్‌పీఎఫ్-11,541
- ఎస్ఎస్‌బీ-819
- ఐటీబీపీ-3,017
- అస్సాం రైఫిల్స్ (ఏఆర్)-1,248
- సెక్రటేరియట్ సెక్యూరిటీ ఫోర్స్-35
- నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో-22
- అర్హతలు: గుర్తింపు పొందిన బోర్డు/సంస్థ నుంచి పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
- శారీరక ప్రమాణాలు: పురుష అభ్యర్థుల ఎత్తు 170 సెం.మీ, మహిళా అభ్యర్థులు-157 సెం.మీ ఉండాలి.
- వయస్సు: 2025, జనవరి 1 నాటికి 18-23 ఏండ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, వైద్య పరీక్షలు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 14
- రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, కరీంనగర్, వరంగల్
- వెబ్‌సైట్: https://ssc.gov.in

### ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో...

**మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 9
- పోస్టులు: ప్రాజెక్ట్ మేనేజర్, జూనియర్ మేనేజర్, మెయింటెనెన్స్ ఆఫీసర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 27
- వెబ్‌సైట్: www.avnl.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్-1: తెలంగాణ చరిత్ర, తెలంగాణ చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఉమ్మడి న్యాయస్మృతి గురించి పేర్కొన్న ప్రకరణ?

గ్రూప్స్ ప్రత్యేకం

## పాలిటీ



**1. భారత రాజ్యాంగంలో నిర్దేశిక నియమాన్ని ఎక్కడ పొందుపరిచారు?**
ఎ) ఆర్టికల్ 36 నుంచి 51 వరకు, పార్ట్ 4
బి) ఆర్టికల్ 36 నుంచి 51 వరకు, పార్ట్ 4(ఎ)
సి) ఆర్టికల్ 36 నుంచి 51 వరకు, పార్ట్ 3
డి) ఆర్టికల్ 36 నుంచి 51 వరకు, పార్ట్ 5

**2. భారత రాజ్యాంగ నిర్మాతలు ఆదేశ సూత్రాలను ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?**
ఎ) అమెరికా బి) రష్యా
సి) స్పెయిన్ డి) ఐర్లాండ్

**3. కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి.**
1. నిర్దేశిక నియమాల ముఖ్య లక్ష్యం సంక్షేమ రాజ్య స్థాపన
2. నిర్దేశిక నియమాలు ప్రభుత్వ విధానాలు రూపొందించడంలో దిక్సూచిలా ఉపయోగపడతాయి
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 సరైనవి కావు

**4. నిర్దేశిక నియమాలను భారతప్రభుత్వం నిజాయితీగా అమలు చేస్తే దేశం భూలోక స్వర్గం అవుతుందని పేర్కొంది ఎవరు?**
ఎ) అంబేద్కర్ బి) ఎంపి చాగ్లా
సి) బీ ఎన్ రావు డి) కేసీ వేర్

**5. కింది వాటిలో నిర్దేశిక నియమాల లక్షణాలకు సంబంధించినవి గుర్తించండి.**
1. ఆదేశిక సూత్రాలు న్యాయ సమ్మతమైనవి కావు
2. ఆదేశిక సూత్రాలు రాజకీయ స్వాతంత్ర్యాన్ని కలిగిస్తాయి
3. ఆదేశిక సూత్రాలు, ప్రభుత్వాలు సౌకర్యాలకు అనుగుణంగా అమలు చేస్తాయి
4. ఆదేశిక సూత్రాలు సుపరిపాలనకు మార్గదర్శకాలుగా పనిచేస్తాయి
ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 4
సి) 2, 3, 4 డి) 1, 3, 4

**6. నిర్దేశిక నియమాన్ని స్వభావాన్ని ఆధారంగా సామ్యవాద నియమాలు, గాంధేయ నియమాలు, ఉదారభావ నియమాలని 3 రకాలుగా వర్గీకరించింది ఎవరు?**
ఎ) ఎం.పి. వర్మ బి) ఎం.పి. శర్మ
సి) వి. సునీల్ శర్మ డి) బి.ఎన్ శాస్త్రీ

**7. నిర్దేశిక నియమాలను వసతి లేనప్పుడు ఒక బ్యాంక్ చెల్లించే చెక్కుల వంటివని అభివర్ణించిందెవరు?**
ఎ) ఎం సీ చాగ్లా బి) ఎం.పి. శర్మ
సి) కె.టి. షా డి) బి.ఎన్ రావ్

**8. కింది వాటిలో ఉదారభావ నియమాలకు సంబంధించి అధికరణ ఏది?**
ఎ) ఆర్టికల్ 44 బి) ఆర్టికల్ 48
సి) ఆర్టికల్ 47 డి) ఆర్టికల్ 46

**9. కింది వాటిలో ఉమ్మడి న్యాయస్మృతి గురించి పేర్కొన్న ప్రకరణ ఏది?**
ఎ) ఆర్టికల్ 43 బి) ఆర్టికల్ 44
సి) ఆర్టికల్ 45 డి) ఆర్టికల్ 46

**10. మాతృక రాజ్యాంగంలో పొందుపరచని ఆదేశిక సూత్రాలు ఏవి?**
1. సమాన న్యాయాన్ని, పేదలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం (ఆర్టికల్ 39(ఎ))
2. పరిశ్రమల నిర్వహణలో కార్మికులు పాల్గొనేటట్లుగా చేయడం (ఆర్టికల్ 43(ఎ))
3. పరిసరాలను రక్షించడం, అభివృద్ధి పరచడం, అడవులను వన్య ప్రాణులను పరిరక్షించడం (ఆర్టికల్ 48(ఎ))
4. 6 సంవత్సరాలు నిండే వరకు బాలబాలికలకు ప్రీస్కూల్ సేవలు అందించాలి (ఆర్టికల్ 45)
ఎ) 1, 2, 3, 4 బి) 2, 3, 4
సి) 1, 2, 3 డి) 4

**11. కింది వాటిలో సామ్యవాద నియమాలకు సంబంధించి ఆదేశిక సూత్రాలు గుర్తించండి.**
1. ఉచిత న్యాయ సహాయాన్ని పేదలకు అందించడం (ఆర్టికల్ 39(ఎ))
2. ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంలో రాజ్యం కృషి చేయాలి (ఆర్టికల్ 47)
3. ఆరోగ్యానికి హాని కలిగించే మత్తు పానీయాలను రాజ్యం నిషేధించాలి (ఆర్టికల్ 47)
4. గోవులను, ఇతర పాడి పశువులను, ఇతర పెంపుడు జంతువులను వధించడం నిషేదం
5. స్త్రీ, పురుషులకు సమానమైన పనికి సమాన వేతనం లభింపజేయడం (ఆర్టికల్ 39(డి))
ఎ) 1, 2, 3 బి) 1, 2, 3, 4
సి) 1, 2, 3, 4, 5 డి) 1, 2, 5

**12. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాల జాబితాలో ఎన్ని సూత్రాలను చేర్చారు?**
ఎ) 5 బి) 6
సి) 4 డి) 3

**13. కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి.**
1. 86వ రాజ్యాంగ సవరణ చట్టం 2002 45వ అధికరణ అమలు చేయడానికి చేశారు
2. 44వ రాజ్యాంగ సవరణ చట్టం 1978 ద్వారా రాజ్యం ఆదాయంలో హోదాలో సౌకర్యాల్లో అసమానతలు తగ్గించడానికి కృషి చేయాలి అనే సూత్రాన్ని నిర్దేశిక నియమాల్లో చేర్చారు
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 సరైనవి కావు

**14. కింద పేర్కొన్న నిర్దేశిక నియమాల్లో గాంధేయ సూత్రాల్లో పేర్కొనని నియమం?**
1. గ్రామ స్వరాజ్ కోసం రాజ్యం చర్యలు తీసుకోవాలి (ఆర్టికల్ 40)
2. సహకార సంఘాల స్వచ్ఛంద ఏర్పాటుకు రాజ్యం కృషి చేయాలి (ఆర్టికల్ 43(బి))
3. వ్యవసాయం, పశుపోషణ రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలి
4. జాతీయ ప్రాముఖ్యత ఉన్న చారిత్రక ప్రదేశాలను లేదా కళాత్మక అంశాలను పరిరక్షించాలి (ఆర్టికల్ 49)
5. పనిచేసే హక్కు, విద్య నేర్చుకునే హక్కు, ఉద్యోగం, ముసలితనం, అనారోగ్యం, అంగవైకల్యం కలిగిన సందర్భాల్లో రాజ్యం సహకరించాలి.
ఎ) 1, 2, 3 బి) 1, 2, 4, 5
సి) 1, 3, 4, 5 డి) 3, 4, 5

**15. ఆదేశిక సూత్రాల్లో అతియవ్వన ప్రకరణ ఏది?**
ఎ) ఆర్టికల్ 43 (బి)
బి) ఆర్టికల్ 48 (ఎ)
సి) ఆర్టికల్ 43 (ఎ)
డి) ఆర్టికల్ 42

**16. కింది వాటిలో ఎవరు నిర్దేశిక నియమాలు శాసన వ్యవస్థకు కరదీపం లాంటివని వ్యాఖ్యానించారు?**
ఎ) బి.ఎన్. రావ్
బి) ఎం.సి. సెతల్వాడ్
సి) ఆస్టిన్ డి) కేసీ వేర్

**17. ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కులు రాజ్యాంగానికి అంతరాత్మ అని ఎవరు అన్నారు?**
ఎ) అంబేద్కర్ బి) ఎం.సి. చాగ్లా
సి) గ్రాన్విల్ ఆస్టిన్ డి) జెడ్ ఎం సింఘ్వి

**18. ఆదేశిక సూత్రాల్లో ఇప్పటివరకు అమలుకు నోచుకోని అంశం?**
ఎ) ఉమ్మడి న్యాయస్మృతి
బి) మత్తు పానీయాల నిషేధం
సి) ఉచిత న్యాయ సహాయం కలిగించడం
డి) గో వధ నిషేధం

**19. ఇప్పటివరకు ఆదేశిక సూత్రాల జాబితాలో నూతనంగా ఎన్ని అధికరణలు చేర్చారు?**
ఎ) 4 బి) 5 సి) 7 డి) 6

**20. సహకార సంఘాలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడానికి, వాటిని స్వయం ప్రతిపత్తి కలిగినవిగా పనిచేయడానికి రాజ్యం కృషి చేయాలి (ఆర్టికల్ 43(బి))ని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాల జాబితాలో చేర్చారు?**
ఎ) 97వ రాజ్యాంగ సవరణ 2011
బి) 98వ రాజ్యాంగ సవరణ 2011
సి) 97వ రాజ్యాంగ సవరణ 2012
డి) 96వ రాజ్యాంగ సవరణ 2011

**21. జతపరచండి.**

| రాజ్యాంగవేత్త | పేర్కొన్న అంశం |
| --- | --- |
| 1. కేసీ వేర్ | ఎ. నిర్దేశిక నియమాలు లక్ష్యాలు - ఆశయాల తీర్మానం మ్యానిఫెస్టోగా పేర్కొన్నారు |
| 2. ఎల్ ఎం సింఘ్వి | బి. నిర్దేశిక నియమాలు భారత రాజ్యాంగం మూలతత్వం |
| 3. బీ ఆర్ అంబేద్కర్ | సి. నిర్దేశిక నియమాలు సాంఘిక న్యాయానికి దోహదపడతాయి |
| 4. బీ ఎన్ రావ్ | డి. నిర్దేశిక నియమాలు అధికార నీతి బోధనలాంటివి |

ఎ) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
బి) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

**22. ఆధునిక రాజ్యాంగాలకు నిర్దేశిక నియమాలు ఒక నూతన పోకడ లాంటివి అని ఎవరు అన్నారు?**
ఎ) ఎం.సి. సెటల్వాడ్ బి) బి.ఎన్ రావ్
సి) ఆస్టిన్ డి) బీ ఆర్ అంబేద్కర్

**23. ఆదేశిక సూత్రాల అంతిమ లక్ష్యం ?**
ఎ) వ్యక్తి స్వేచ్ఛను కాపాడటం
బి) దేశంలో ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్య స్థాపన
సి) దేశంలో ఆర్థిక, సామాజిక సామ్యవాద స్థాపన
డి) దేశం సర్వతోముఖాభివృద్ధికి సంబంధించింది

**24. ఏ ప్రభుత్వం అయితే నిర్దేశ నియమాల అమలును విస్మరిస్తుందో సదరు ప్రభుత్వం రాబోయే సాధారణ ఎన్నికల్లో ప్రజలకు తప్పక సమాధానం ఇవ్వాల్సి వస్తుంది అని నిర్దేశిక నియమాల ప్రాముఖ్యతను పేర్కొన్నవారు?**
ఎ) గాంధీ బి) రాజేంద్రప్రసాద్
సి) ఆస్టిన్ డి) బీ ఆర్ అంబేద్కర్

**25. భారత రాజ్యాంగ పరిషత్ ఆదేశిక సూత్రాలను న్యాయ సమ్మతమైనవిగా ఎందుకు ప్రకటించలేదు?**
1. ఆదేశిక సూత్రాల అమలుకు కావాల్సిన ఆర్థిక వనరులు లేకపోవడం
2. దేశంలో ఉన్న భిన్నత్వంలో ఏకత్వం, వెనుకబాటుతనం
3. నిర్దేశిక నియమాల అమలు కావాల్సినంత పాలన అనుభవం లేకపోవడం
4. నిర్దేశిక నియమాల అమలుకు సరైన ప్రణాళిక విధానం లేకపోవడం
ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
సి) 1, 2, 3, 4 డి) 2, 3

**26. ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాల మధ్య సంఘర్షణ ఏర్పడితే ప్రాథమిక హక్కులే చెల్లుబాటు అవుతాయని ఏ కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది?**
ఎ) చంపకమ్ దొరాయ్ రాజన్ కేసు (1951)
బి) కేశవానంద భారతి కేసు (1973)
సి) బిజుబాథ్యుల్ కేసు
డి) ఉన్నికృష్ణన్ కేసు

**27. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు ఏ రాజ్యాంగ సవరణ చేశారు?**
ఎ) 76 బి) 72
సి) 73 డి) 74

**28. ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాలకు మధ్య వ్యత్యాసాలకు సంబంధించి కింది వాటిలో వాస్తవాంశాన్ని గుర్తించండి.**
1. ప్రాథమిక హక్కులు సకరాత్మకమైనవి కొన్ని విషమాలు చేయమని రాజ్యాన్ని ఆదేశిస్తాయి
2. ఆదేశిక సూత్రాలు సకారాత్మకమైనవి. కొన్ని అంశాలను చేయటాన్ని రాజ్యం నిషేదిస్తుంది
3. ప్రాథమిక హక్కులు దేశంలో ప్రజాస్వామ్యానికి దోహదం చేస్తాయి
4. ఆదేశిక సూత్రాలు రాజకీయ ప్రజాస్వామ్యానికి దోహదం చేస్తాయి
ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
సి) 1, 2, 3, 4 డి) 3, 4

**29. కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి.**
1. నిర్దేశిక నియమాలు అమలు చేయడానికి ప్రభుత్వాలు ప్రత్యేకంగా శాసనాలు చేయాలి
2. ప్రాథమిక హక్కులు అమలు చేయడానికి ఎలాంటి శాసనాలు చేయనవసరం లేదు
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 సరైనవి కావు

**30. కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి.**
1. నిర్దేశిక నియమాలు చట్టబద్దత కలిగి ఉన్నాయి
2. ప్రాథమిక హక్కులు నైతిక, రాజకీయ బద్దత కలిగి ఉన్నాయి
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 సరైనవి కావు

**31. కింది వాటిలో సరైన దాన్ని గుర్తించండి.**
1. నిర్దేశిక నియమాలు పౌరుల సంక్షేమానికి తోడ్పడుతాయి. కాబట్టి ఇవి వ్యక్తిగతమైనవి
2. ప్రాథమిక హక్కులు సమాజ సంక్షేమం కోసం తోడ్పడుతాయి. కాబట్టి ఇవి సామాజికపరమైనవి
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 సరైనవి కావు

**జవాబులు**

| | | | |
| --- | --- | --- | --- |
| 1. ఎ | 2. డి | 3. సి | 4. బి |
| 5. ఎ | 6. బి | 7. సి | 8. ఎ |
| 9. బి | 10. సి | 11. డి | 12. సి |
| 13. సి | 14. డి | 15. ఎ | 16. బి |
| 17. ఎ | 18. ఎ | 19. సి | 20. ఎ |
| 21. బి | 22. డి | 23. బి | 24. డి |
| 25. సి | 26. ఎ | 27. సి | 28. సి |
| 29. సి | 30. డి | 31. డి | |


**ఎం.ప్రవీణ్ కుమార్**
విషయనిపుణులు
హైదరాబాద్